సాధారణ ఉప్పు, దాని సంఘటిత మూలకాలు

సాధారణ ఉప్పు–ఉప్పు ద్రావణం

- సముద్రపు నీటిలో ఉప్పు శాతం?

జ. 2.8 శాతం

- భూమి పై పొరలో లభించే ఉప్పును ఏమంటారు?

జ. రాతి ఉప్పు

- మనదేశంలో రాతి ఉప్పు నిక్షిప్తమైన రాష్ట్రాలు?

జ. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్

- సముద్రపు నీటి నుంచి ఉప్పుని తయారు చేయడంలో తోడ్పడేవి?

జ. సూర్యరశ్మి, గాలి

- సముద్రపు నీటి నుంచి సంగ్రహించిన ఉప్పులోని రసాయన పదార్థాలు?

జ. సోడియం సల్ఫేట్, కాల్షియం సల్ఫేట్, $MgCl2$

- ఉప్పు ద్రావణం నుంచి Ca, Mg కార్బొనేట్లను అవక్షేపించుటకు కలపాల్సిన రసాయనాలు?

జ. సోడియం కార్బొనేట్, కాల్షియం హైడ్రాక్సైడ్

- మలిన ఉప్పును శుద్ధి చేయడంలో HCl వాయువును ఎందుకు కలుపుతారు?

జ. ఉప్పు ద్రావణీయతను తగ్గించడానికి

- సాధారణ ఉప్పులో ఉండే మలినాలు?

జ. సోడియం, కాల్షియం సల్ఫేట్

- బట్టల సోడా ఫార్ములా?

జ. Na_2CO_3

- కాస్టిక్ సోడా రసాయన నామం?

జ. సోడియం హైడ్రాక్సైడ్

- శీతలీకరణ మిశ్రమం తయారు చేసేటప్పుడు ఉప్పును ఎందుకు ఉపయోగిస్తారు?

జ. $0^{\circ}C$ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందడానికి

- సబ్బుల పరిశ్రమలో సబ్బును బయలు పరిచే ప్రక్రియలో ఉపయోగించేది?

జ. ఉప్పు

- మనం వాడే ఉప్పులో సముద్రం నుంచి గ్రహించిన ఉప్పు శాతం?

జ. 60 శాతం